
# శ్రీల ప్రభుపాదవారు శాస్త్రంచే బంధితులు కారు

ప్రచురించినవారు తత్త్వవిత్ ప్రభు | మే 6, 2020 | తత్త్వశాస్త్రము



## శాస్త్ర ప్రకారము, శ్రీల ప్రభుపాదవారు శాస్త్ర నియములకు అతీతులు

***ఋత్విక్*** వ్యవస్థ దీక్షలను గురించి ఇస్కాన్ (ISKCON) యొక్క ఒక సాధారణ వాదన ఇలా వుంది:

"ఈ భౌతికప్రపంచం నుండి శారీరక నిష్క్రమణము తరువాత ***గురువు*** శిష్యులను అంగీకరించిన చారిత్రక ప్రాధాన్యత ఎన్నడూజరుగలేదు. ముఖ్యంగా ***ఋత్విక్*** వ్యవస్థకు అర్ధం ఇదే కాబట్టి, చారిత్రక ప్రాధాన్యతలేని మరియు గ్రంధాలలో ప్రస్తావించని వ్యవస్థను ప్రభుపాదవారు ఎందుకు స్థాపిస్తారు? అందువలన, ఈ వ్యవస్థను స్థాపించాలని అతని ఉద్దేశం కాదు. భౌతికప్రపంచం నుండి తన శారీరక నిష్క్రమణము వరకు అతని ***ఋత్విక్*** వ్యవస్థ ఒక తాత్కాలిక అమరిక మాత్రమే."

ముందుగా, తన భౌతిక నిష్క్రమణ తరువాత భవిష్యత్తు కోసం ***ఋత్విక్*** వ్యవస్థను ఏర్పాటు చేయుటం ద్వారా శ్రీల ప్రభుపాదవారు ***శాస్త్రం***నకు వ్యతిరేకంగా వెళ్లలేదు. మేము దీనిని మా ప్రసిద్ధ దృక్పథ పత్రం IA77 (1977 తరువాత దీక్షలు ) లో విస్తృతంగా వివరించాము. దీక్ష అనేది ఆధ్యాత్మిక గురువు నుండి శిష్యునికి ఆధ్యాత్మికజ్ఞానం బదిలీ. ***దీక్ష*** తీసుకొనుటకు భౌతిక సామీప్యాన్ని నియమముగా సూచించు ఆధారము లేదు. తన పుస్తకాల ద్వారా, శ్రీల ప్రభుపాదవారు ఇప్పటికే లక్షలాదిమందిని దీక్షీకరిస్తున్నారు. అంతేకాకుండా, శ్రీల ప్రభుపాదవారి యొక్క భౌతిక ఉనికి ఉన్న సమయంలో జరిగినట్లుగానే భక్తులకు శిక్షణ ఇవ్వడానికి ఆలయ అధికారులు ఉన్నారు.

శ్రీల ప్రభుపాదవారు తన భౌతిక నిష్క్రమణ తర్వాత ***ఋత్విక్*** వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా ***శాస్త్రం***ను అతిక్రమించి ఉంటారనే వాదనను మనం పరిగణించినప్పటికీ, శ్రీచైతన్యమహాప్రభువు ప్రభువు ప్రకారం శ్రీల ప్రభుపాదవారు ***శాస్త్ర*** నియమాలకు అతీతులు.

**శ్రీచైతన్యచరితామృతము మధ్యలీల 10.136 నకు భాష్యము**లో శ్రీల ప్రభుపాద ఈ విధంగా వ్రాశారు:

“తన గురుదేవుడు ఎంతటి శక్తిసంపన్నుడంటే భగవంతునితో సమానుడని శ్రీచైతన్యమహాప్రభువు సమాధానంగా పలికారు. ఆయన నిజానికి సమస్త జగత్తుకే గురువు. ఎటువంటి లౌకిక నియమానికి, నిబంధనకు ఆయన దాసుడు కాడు. ఈశ్వరపురి వంటి శక్తిపూర్ణుడైన గురువు జాతికుల భేదము లేకుండ ఎవ్వరి పైన నైనా కరుణను కురిపించగలడు. సారాంశమేమంటే శక్తిపూర్ణుడైన గురువు శ్రీకృష్ణునిచే, తన ***గురువు***చే సమ్మతించబడి ఉంటాడు; కనుక ఆయనను సాక్షాత్తుగా భగవంతునితో సమానునిగా భావించాలి. "***సాక్షాద్ధరిత్వేన***" అని విశ్వనాథచక్రవర్తి ఠాకూరులు కూడ నిర్ణయం పలికారు.అంటే ప్రామాణిక గురుదేవుడు దేవదేవుడైన హరితో సమానుడు. హరి తాను కోరిన రీతిగా వర్తించేందుకు స్వాతంత్ర్యము కలిగియున్నట్లు శక్తిపూర్ణుడైన గురువు కూడా స్వతంత్రుడై ఉంటాడు. లౌకిక నియమనిబంధనలు శ్రీహరికి వర్తించనట్లు, ఆ దేవదేవునిచే శక్త్యావేశము పొందినట్టి గురువు కూడా వాటికి లోబడడు."***కృష్ణశక్తి వినా నహే తార ప్రవర్తన***" అని చైతన్యచరితామృతములో (అంత్యలీల 7.11 ) చెప్పబడింది. కృష్ణునిచే శక్త్యావేశము పొందినట్టి ప్రామాణిక గురుదేవుడు భగవన్నామ మహిమను ప్రచారము చేయగలుగుతాడు. ఎందుకంటే ఆయనకు భగవంతుని తరుపున పనిచేసేందుకు అధికారము లభించి ఉంటుంది. లౌకికజగత్తులో ఎవరేని ఒక యజమాని తరుపున పనిచేసేందుకు అధికారాన్ని పొంది ఉంటే ఆ విధంగా పనిచేయగలుగుతాడు.అదేవిధంగా తన ప్రామాణిక గురువు ద్వారా కృష్ణునిచే శక్త్యావేశము పొందినట్టి గురువును సాక్షాత్తుగా భగవంతునిలాగ భావించాలి. "***సాక్షాద్ధరిత్వేన***" అని అంటే అర్థమిదే. అందుకే శ్రీచైతన్యమహాప్రభువు భగవంతుడు, ప్రామాణిక గురువు కలాపాలను ఈ విధంగా వర్ణించారు.”

**శ్రీచైతన్యచరితామృతము, మధ్యలీల 10.137:**

*ప్రభు కహే, - ఈశ్వర హయ పరమ స్వతంత్ర*

*ఈశ్వరేర కృపా నహే వేదపరతంత్ర*

**అనువాదం:**

“శ్రీచైతన్యమహాప్రభువు చెప్పసాగారు : 'భగవంతుడు, నా గురువైన ఈశ్వరపురి ఇద్దరు కూడ పరమ స్వతంత్రులు. కనుక భగవత్కృప గాని, ఈశ్వరపురి కృప ఎటువంటి వైదిక నియమనిబంధనలకు లోబడవు.'”

**శ్రీచైతన్యచరితామృతము మధ్యలీల 10.136 నకు భాష్యము**లో శ్రీల ప్రభుపాద ఈ విధంగా వ్రాశారు:

“శక్త్యావేశము కలిగినట్టి గురువైన ఈశ్వరపురి ఎవ్వరి పట్లనైనా కృపజూపగలరు.[...] ప్రామాణిక గురువుచే దీక్షితుడు అయినవాడు శ్రీఘమే ***బ్రాహ్మణు***డౌతాడని హరిభక్తివిలాసములో శ్రీల సనాతన గోస్వామి తెలిపారు. కుహనాగురువు ఒక వ్యక్తిని బ్రాహ్మణునిగా మార్చలేడు, కాని అధీకృతుడైన గురువు అది చేయగలడు. శాస్త్రము, శ్రీచైతన్యమహాప్రభువు, సమస్త గోస్వాముల నిర్ణయము ఇదే.”

## గురు పరంపర చరిత్రలో ఎటువంటి ప్రాధాన్యతలేని శ్రీల ప్రభుపాదవారి ఆదేశం (*ఋత్విక్* వ్యవస్థ వలె) ను ఎలా అనుసరించాలి?

సరే, మనం ప్రాధాన్యత గురించి మాట్లాడితే, రోజుకు పదహారు మాలలు మాత్రమే జపించడానికి అనుమతించే ప్రాధాన్యత కూడా లేదు. శ్రీల ప్రభుపాదవారు అటువంటి సర్దుబాటు చేసారు. ఇది అపూర్వమైనది.

**శ్రీమద్భాగవతము 10.2.31 లో ఈవిధంగా చెప్పబడింది:**

***స్వయం సముత్తీర్య సుదుస్తరం ద్యుమన్***

***భవార్ణవం భీమమదభ్రసౌహృదాః***

***భవత్పదాంభోరుహనావమత్ర తే***

***నిధాయ యాతాః సదనుగ్రహో భవాన్***

**అనువాదం:**

“సూర్యప్రకాశుడా! భక్తుని కోరికను తీర్చుటకు నీవు సదా సన్నద్ధుడవై ఉంటావు. అందువలన నీవు కల్పవృక్షమని (వాంఛాకల్పతరువు) తెలియబడితివి. భీషణమగు భవసాగరమును దాటుటకు ***ఆచార్యులు*** పూర్తిగా నీ పాదపద్మములనే ఆశ్రయించినవారై ఆ భవతరణ విధానమును ఈ జగత్తులో విడిచివెళతారు. నీవు నీ భక్తుల యెడ అమితానుగ్రహము కలవాడవు కనుక వారికి తోడ్పడుటకు ఈ పద్ధతిని అంగీకరింతువు.”

పైన పేర్కొన్న ***శ్లోకము యొక్క భాష్యము***లో శ్రీల ప్రభుపాద వ్రాశారు:

“మా కృష్ణచైతన్యోద్యంలో ఇదే విధానంను సూచించబడి అనుసరింపబడుతూంది.నాల్గువిధములైన పాపకర్మల (అక్రమ సంబంధము, మత్తుపదార్థ స్వీకారము, మాంసభక్షణము, జూదము) నుండి దూరముగానుండవలెనని, రోజుకు కనీసము పదహారు మాలల నామజపమాచరించవలెనని ఉపదేశించబడినది. ఇవి ప్రామాణికమైన ఉపదేశములు. [...] విధినియమాలను,అధికారులు ప్రచురించిన వివిధ పుస్తకాలు మరియు సాహిత్యాలలో సూచించిన పద్ధతిని ఖచ్చితంగా అనుసరించే భక్తుడిని శ్రీకృష్ణభగవానుడు అంగీకరిస్తారు. శ్రీకృష్ణపాదపద్మనౌకను గ్రహించి భవసాగరం దాటే విధానంను ***ఆచార్యుడు*** ఒసగును. ఈ పద్ధతిని ఖచ్చితంగా ఆచరించినచో భగవత్కరుణచే చివరకు గమ్యస్థానంను చేరగలరు. ఇదియే "***ఆచార్య సంప్రదాయం***" అని పిలువబడును. [...] ***ఆచార్య-సంప్రదాయం*** అనేది ఖచ్చితంగా ఆమోదించబడినది. అందువలన ***ఆచార్య-సంప్రదాయం*** ను తప్పనిసరిగా అంగీకరించాలి, లేనిచొ ఒకని ప్రయాస అంతా వృధా అవుతుంది.”

కాబట్టి మనం అపూర్వమైన రోజుకు-పదహారు-మాలలు నియమమును అంగీకరించగలిగితే, అపూర్వమైన ***ఋత్విక్*** వ్యవస్థను మనం ఎందుకు అంగీకరించలేము? అలాంటి ఎంపిక అంగీకారం ఎందుకు?

**శ్రీచైతన్యచరితామృతము మధ్యలీల 10.144** లో మనం చూద్దాం:

***భట్ట కహే, - గురుర ఆజ్ఞా హయ బలవాన్***

***గురు ఆజ్ఞా నా లంఘియే, శాస్త్ర – ప్రమాణ***

## అనువాదం:

"సార్వభౌమభట్టాచార్యుడు చెప్పసాగాడు : "గుర్వాజ్ఞ ప్రబలమైనది, అతిక్రమించరానిది. ఇది ***శాస్త్రప్రమాణము***.""

## శ్రీచైతన్యచరితామృతము మధ్యలీల 10.145 (రఘు వంశ 14.46 నుండి చెప్పబడింది):

***స శుశ్రువాన్ మాతరి భార్గవేణ***

***పితుర్ని యోగాత్ ప్రహృతం ద్విషద్వత్***

***ప్రత్యగృహీదగ్రజ శాసనం తద్***

***ఆజ్ఞా గురూణాం హ్యవిచారణీయా***

"తండ్రిచే ఆజ్ఞాపితుడై పరశురాముడు శత్రువైన చందముగా తన తల్లి రేణుకను వధించాడు. శ్రీరామచంద్రుని సోదరుడైన లక్ష్మణుడు ఇది వినగానే తన అన్నగారి సేవలో నెలకొని ఆజ్ఞాపాలనము చేసాడు. గుర్వాజ్ఞను ఎటువంటి ఆలోచన లేకుండ సమ్మతించాలి."

లక్ష్మణుడు పరిశీలన లేకుండా అంగీకరించిన శ్రీరామచంద్రుడు ఆదేశాలు ఏమిటి? మనం రఘు-వంశ గ్రంథాన్ని పరిశీలిస్తే ఈ పద్యం యొక్క సందర్భం అర్థం చేసుకోవచ్చు. శ్రీరామచంద్రుడు కాలక్షేపాల గురించి ప్రసిద్ధ కవి కాళిదాసు రాసిన పురాణ పద్యం ఇది. మేము అంతర్జాలంలో శోధించాము మరియు ఇక్కడ చాలా అధికారిక అనువాదం కనుగొనబడింది. పైన పేర్కొన్న పద్యం యొక్క పూర్తి సందర్భం మనకు అర్థమయ్యేలా ఈ పద్యానికి ముందు ఉన్న పద్యం అక్కడ నుండి ఉన్నది వున్నట్లుగా చూపబోతున్నాము.

**రఘు వంశ 14.45:**

*ప్రజావతీ దోహదశంసినీ తే*

*తపోవనేషు స్పృహయాలురేవ*

*స త్వం రథీ తద్వ్యపదేశనేయాం*

*ప్రాపయ్య వాల్మీకిపదం త్యజైనామ్*

**అనువాదం:**

శ్రీరామచంద్రుడు ఈ క్రింది విధంగా లక్ష్మణుడను ఆజ్ఞాపించాడు "మీ వదిన గర్భవతి. గర్భిణీ స్త్రీలకు సహజంగా ఎన్నో కోరికలు పుడతాయి. ఇప్పుడామె తపోవనాలు సందర్శించాలని కుతుహల పడుతున్నట్లు చెప్పింది. కనుక ఆ నెపంతో నీవు ఆమెను రథంమీద అడవులకు తీసుకుని వెళ్ళు. వాల్మీకి ఆశ్రమం చెంత దిగవిడిచి రా.

ఈ ప్రత్యేక సంఘటన, అయోధ్య పౌరులు తల్లి సీతాదేవి పాత్ర గురించి ఆమె లంకలోని శ్రీరామచంద్రుడి అగ్ని పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తరువాత కూడా చెడుగా మాట్లాడిన తరువాత జరిగిందని అర్థం చేసుకోవచ్చు. శ్రీరామచంద్రుడు తల్లి సీతాదేవిని అడవికి బహిష్కరించడానికి సిద్ధమౌతూ మరియు అతను తన ప్రణాళికను ఈ విధంగా అమలు చేయమని లక్ష్మణుడును ఆదేశించారు.

ముఖ్యంగా గర్భధారణ సమయంలో ఒకరు తన భార్యను రక్షించవద్దు అనేది ఖచ్చితంగా శాస్త్రవిరుద్ధం, శ్రీరామచంద్రుడు శాస్త్రవిరుద్ధంగా అనిపించే ఒక ఆదేశంను జారీ చేశారు. అయితే, తండ్రి జమదగ్ని పరశురామున్ని సొంత తల్లిని చంపమని కోరిన వెంటనే తన కత్తితో ఆమెను నరికి చంపిన సంఘటనను లక్ష్మణుడు గుర్తు చేసుకున్నాడు. మహిళల రక్షణ చాలా ముఖ్యమని శాస్త్రాలలో నొక్కిచెప్పబడినప్పటికీ ఇటువంటి చర్య ఖచ్చితంగా అపూర్వమైనది మరియు శాస్త్రవిరుద్ధంగా కనిపిస్తూంది. కానీ అది పరిగణనలోకి తీసుకోకుండా అమలు చేయబడింది.

మనం అదేవిధంగా, శాస్త్రానుగునంగా లేదా శాస్త్రవిరుద్ధంగా వున్న విషయములను పరిగణలోకి తీసుకోకుండా శ్రీల ప్రభుపాద వంటి సాధికారిత ఆధ్యాత్మిక గురువు యొక్క ఆదేశములను అమలు చేయాలి. శ్రీచైతన్యచరితామృతము యొక్క తరువాతి పద్యంలో ఇది ఈ క్రింది విధంగా మరింత స్పష్టంగా చెప్పబడింది.

**శ్రీచైతన్యచరితామృతము మధ్యలీల 10.146 (రామాయణము, అయోధ్యాకాండము 22.9 నుండి చెప్పబడింది):**

*నిర్విచారం గురోరాజ్ఞా*

*మయా కార్య మహాత్మనః*

*శ్రేయో హ్యేవం భవత్యాశ్చ*

*మమ చైవ విశేషతః*

**అనువాదం:**

"తండ్రి వంటి మహానీయుని ఆజ్ఞను నిర్విచారముగా పాటించాలి. ఎందుకంటే అటువంటి ఆజ్ఞలో మనిద్దరికి కూడ శ్రేయస్సున్నది. విశేషముగా అది నాకు శ్రేయోదాయకమైనది." తన తండ్రి దశరథమహరాజు తనను అయోధ్యనుండి బహిష్కరించబడినప్పుడు, శ్రీరామచంద్రుడు సీతాదేవితో చెప్పిన విషయమిది.

**ఇదేవిధంగా శ్రీమద్భాగవతము 3.24.13 లో కూడా మనకు చెప్పబడింది:**

ఏతావత్యేవశుశ్రూషా కార్యా పితర పుత్రకైః

బాఢమిత్యనుమన్యేత గౌరవేణ గురోర్వచః

**అనువాదం:**

"పుత్రులు ఈ విధముగానే తండ్రికి సేవ చేయవలెను. "మీ ఆజ్ఞ" అని వినయముతో పలుకుచు తండ్రి లేదా గురువు యొక్క ఆజ్ఞను మనుజుడు పాటించవలెను."

పైన పేర్కొన్న **శ్లోకము యొక్క భాష్యము**లో శ్రీల ప్రభుపాద వ్రాశారు:

“"***పితరి***" మరియు "***గురోః***" అను రెండు పదములు ఈ శ్లోకమునందు అతిప్రధానమైనవి. తనయుడు తండ్రి యొక్క వాక్కును, శిష్యుడు గురువుగారి వాక్కును నిస్సంకోచముగా అంగీకరించవలెను.తండ్రిగాని, గురువుగాని ఏది ఆజ్ఞాపించినను "మీ ఆజ్ఞ" అని ఎట్టి వాదము లేకుండా గ్రహించవలెను. "ఇది సరియైనది కాదు. దీనిని నేను నిర్వహింపజాలను" అని శిష్యుడు గాని, తనయుడు గాని పలికెడి సంఘటనే ఉండకూడదు. అతడు ఆ విధముగా పలికినపుడు పతితుడైనట్లే యగును [...] ఏదియేమైనను తండ్రి లేదా గురువు యొక్క ఆజ్ఞను వెంటనే అంగీకరించి నిస్సంకోచముగా నిర్వహింపవలెను. ఈ విషయమున చర్చేయే ఉండకూఢదు. తండ్రికి, గురువుకి చేయగలిగిన నిజమైన సేవ అదియే. గుర్వాజ్ఞ యనునది శిష్యులకు ప్రాణము వంటిదని శ్రీ విశ్వనాథచక్రవర్తిఠాకూరులు పలికియున్నారు. మనుజుడు తన ప్రాణమును దేహము నుండి వేరు చేయలేనట్లుగా, గుర్వాజ్ఞను శిష్యుడు తన జీవితము నుండి వేరు కావింపజాలడు. గుర్వాజ్ఞను శిష్యుడు ఆ రీతిని పాటించగలిగినచో నిక్కముగా పూర్ణుడు కాగలడు.”

నిజమైన గురువు శ్రీల ప్రభుపాద మరియు అతను ఋత్విక్ దీక్షా విధానంను ఇచ్చినట్లయితే మనం దానిపై అవిధేయత చూపలేము.

పైన పేర్కొన్న శాస్త్రీయ ఆధారాలతో, శాస్త్రనియమాలకు విరుద్ధంగా వున్నట్లు అనిపించినప్పటకీ ఆధ్యాత్మిక గురువు యొక్క ఆజ్ఞను నిస్సంకోచముగా పాటించుటకు మనకు మూడు సందర్భములు లభించినవి. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1. పరశురాముడు తన తండ్రి జమదగ్ని ఆదేశమును నిస్సంకోచముగా పాటించెను;
2. లక్ష్మణుడు తన అన్న శ్రీరామచంద్రుని ఆదేశమును నిస్సంకోచముగా పాటించెను; మరియు
3. శ్రీచైతన్యమహాప్రభువు తన గురువు ఈశ్వరపురి ఆదేశమును నిస్సంకోచముగా పాటించెను.

ఈ మూడు సందర్భములలో, శాస్త్రనియమాలకు విరుద్ధంగా వున్నట్లు అనిపించినప్పటకీ (మన అసంపూర్ణ అవగాహన ప్రకారం) ఆధ్యాత్మిక గురువు యొక్క ఆజ్ఞను నిస్సంకోచముగా పాటించవలెను అని దేవాదిదేవుడే మనకు ఉదాహరణగా చూపించారు.

అందువలన, ***శాస్త్రముల*** ప్రకారము, కలియుగంలో బద్ధజీవులపై దయ చూపు విషయంపై శ్రీల ప్రభుపాదవారు ***శాస్త్ర***నియములకు అతీతులు. కావున ,భక్తులందరూ వారి చిన్న మెదడులతో చేసిన అవివేక పరిశీలనలను వదిలిపెట్టి నిస్సందేహంగా ***ఋత్విక్*** దీక్షా వ్యవస్థను అంగీకరించాలి.

ప్రస్తుత ఇస్కాన్ (ISKCON) భక్తులు శ్రీల ప్రభుపాదను ***శాస్త్రం*** ద్వారా అర్థం చేసుకోవాలనుకుంటున్నారు. కానీ శ్రీల ప్రభుపాదనుండి శాస్త్రంను అర్థం చేసుకోవటం నిజమని వారికి అర్థం కాలేదు. శ్రీల ప్రభుపాదవారి దయ వలన మాత్రమే వారు ***శాస్త్రం***ను అర్థం చేసుకోగలరు.

**శ్వేతాశ్వతరోపనిషత్ 6.23** లో చెప్పబడిన విధముగా:

***యస్య దేవే పరాభక్తిర్యథా దేవే తథా గురౌ***

***తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః***

"దేవదేవుడైన విష్ణువు పట్ల అనన్యమైన భక్తి కలవాడు, అదేవిధముగా ఎటువంటి దురుద్దేశ్యము లేకుండ గురుపరాయుణుడుకూడ అయినవాడు సమస్త జ్ఞానకోవిదుడౌతాడు. అటువంటి భక్తుని హృదయములో నిజమైన వేదజ్ఞానసారము ప్రకటమౌతుంది."

కానీ, పై రచన నుండి మీరు చూడగలిగినట్లు, ఒకరు దీన్ని శాస్త్రం యొక్క కోణం నుండి చూడాలనుకున్నా, శ్రీల ప్రభుపాదవారి ఆదేశం పరిపూర్ణమైంది మరియు దాన్ని ఎటువంటి వాదన లేకుండా నిర్వహించడం మన ఏకైక కర్తవ్యం.